


'మనం మధ్యతరగతివాళ్ళం. అందులో కూడా అడుగుపొరవాళ్ళం మనం. అద్దెకుండే ఇళ్ళు కేవలం మనకోసం కట్టినవే! రెండుగదులు ఒక వంటగది ఉంటాయందులో. అది భరించేందుకే మనకు తాతలు దిగివస్తారు. మనచుట్టూ ఉండే వాళ్ళు మనలాంటివాళ్ళే—ఎందులోనో ఒక దానిలో గుమాస్తాగానో లేక అదే ఉద్యోగం ఇంకో పేర్తోనో చేస్తుంటారు.

'ఈ పరిధి దాటవు మన జీవితాలు. అటువంటివాళ్ళకే మన పిల్లలనిస్తాం. మన కోడళ్ళుగనూ అటువంటివాళ్ళే వస్తారు. జీవితమంతా అతికష్టపడి మనం కన్న సంతానాన్ని చదివించి, మనలాంటివారికే ఇచ్చి పెళ్ళిళ్ళుచేసి 'ఈ లోకంలోకి వచ్చినందుకు మన కర్తవ్యం నెరవేర్చుకున్నాం' అని ఆనందపడి చేస్తాం. అక్కడినుంచి ఇదే పోరాటం మన పిల్లలూ మొదలెడతారు.'

'అయితే ఏమంటావోయ్, ఇంత ఎండ్రిను తాగి పైకెళ్ళిపోమంటావా?' అడిగాడు ఆ ఉపన్యాసాన్ని మధ్యలోనే అడ్డుకుని వెంకట్రావు.

నవ్వాడు చిరంజీవి. చిరంజీవి చాలా శోగ్గా నవ్వగలడు. అద్దంలో చూసుకుంటూ అది ప్రాక్టీసు చేశాడు. 'అదికాదు బావగారూ, ఈ వలయంలోంచి బయటపడేందుకు మనం కృషిచేయాలి. పై తరగతి వాళ్ళు వాళ్ళ పిల్లల్ని కాన్వెంటుల్లో చదివిస్తారు. అక్కడ అతి చక్కని పద్ధతుల్లో చదివిస్తారు వాళ్ళని. వాళ్ళకి చిన్నతనం నుంచే ఖరీదయిన బుద్ధులు, కోరికలు వస్తాయి. అలా అలా పెరిగి అప్పటికి పట్టాచేసి ఏ కలెక్టర్లుగానో, డాక్టర్లుగానో అయిపోతారు వాళ్ళు. ఇక మన పిల్లలు మామూలు స్కూళ్ళలో చదివి అక్కడ బూతుమాటలూ, సినిమా పాటలూ నేర్చుకుని అతికష్టంమీద డిగ్రీ సంపాయించుకుని సర్వీసు కమిషన్‌లో పాసయి గుమాస్తా అయిపోతారు. ఈ రెండురకాల జీవితాలు సమాంతరరేఖల్లాంటివి. అందులో మనం చేయవలసింది ఇటువంటి ఊబిలోంచి బయటపడేందుకు ప్రయత్నం.'

'సమాంతర రేఖలంటున్నావు ఇక ప్రయత్నం చేసినమాత్రం ప్రయోజనమేమిటోయ్.'

'లాంటివి' అన్నాను బావగారూ. మనకు కావలసింది అంతస్తు. ఆ అంతస్తులో ఉన్న వాళ్ళని మనం డబ్బుతో ప్రసన్నులం చేసుకోలేం—ఎందుకంటే కొండంత దేముళ్ళు వాళ్ళు. అంత డబ్బు మనదగ్గరుండదు. వాళ్ళకి కావలసిన హోదాలని పలుకుబడితో మనం తెచ్చివ్వలేం— ఆ మాత్రం పలుకుబడే మనకుంటే మనమే బాగుపడే వాళ్ళం. ఇక మిగిలిందేమిటి?'

అంతవరకు తమ్ముడు చెబుతున్న మాటల్ని ఆశతో, ఒళ్ళంతా చెవులు చేసుకుని వింటున్న పద్మావతికి నిస్పృహ కలిగింది. 'ఇంక మిగిలిందేమిట్రా నా బొంద?' అంది నిట్టూరుస్తూ. చేతికి అదృష్టం అందినట్టే అంది జారిపోతున్నట్టనిపించింది ఆవిడకి.

'కరెక్టక్కయ్యా, 'బొంద' అదే మాట. ఎందుకంటే నీ [illegible] పోయింది. మాకి మన అందం ఒక్కటే పెట్టుబడి. అది కూడా లేనివాళ్ళ గురించి మనం [illegible] ఆలోచించం. ఇప్పుడు ఉదాహరణకి మన కూతురు విజయ ఉంది. దాని అందం చాలా కొద్ది మందికుంటుంది. [illegible]టులో కట్నాలకి పెళ్ళికొడుకుల్ని [illegible] కోవాలని ప్రయత్నిస్తున్న [illegible] ఆ రేటులో [illegible] ఏమీ ఉండదు. అదే [illegible] ప్రయోగించి జాగ్రత్తగా [illegible] 

చేయాలు పెంచుకున్నాం అనుకో! డబ్బు, కృత్రిమ హోదాలు — వీటితో విసిగిపోయిన చాకులాంటి కుర్రాడు, భవిష్యత్తు బోలెడు గలవాడు, అసలుసిసలైన ఈ మంచు బిందువులాంటి అందాన్ని చూసి మనకు దగ్గరవుతాడు...అది ఖాయం! షో కేసులో పెట్టిన కంటికి నదురయిన వస్తువుని ఖరీదు కొంచెం ఎక్కువ పెట్టినా ఎగరేసుకు పోరు ...అసలు నన్నడిగితేనే అక్కయ్యా, అందానికి తెలివితేటలు జోడిస్తే అది ఆటంబాంబంత శక్తివంతంగా ఉంటుంది.'

విశ్వరూపం చూస్తున్నంత తన్మయత్వంతో వింటున్న పద్మావతిని, కొంచెం సిగ్గు నటిస్తున్నా అతి శద్ధగా స్వప్న లోకంలోంచి వింటున్న కూతురు విజయని చూశాడు వెంకటావు అయనకి కంగారొచ్చింది బావమరిది చెబుతున్న కబుర్లకి. 'ఒరేయ్ నాయనా, ఇటువంటివిటా నువ్వు చెప్పేది? తప్పురా ఇటువంటి ఆలోచన లోరేయ్! జరిగేపనులు కావురా నాయనా! మనస్సులు కరకరంగా పాడు చేయకురా వాళ్ళవి'

పద్మావతి ఆలోచనకి అంతరాయం కలిగింది. 'ఏమిటట వాడు చెప్పినదానిలో తప్పు? లోకరీతి చెప్పాడు అంతేగా! మొన్నటికి మొన్న సుశీలమ్మ కూతుర్ని అవిడ తమ్ముడు అస్సాం తీసుకెళ్లి అక్కడ నలుగురికీ పరిచయం చేశాడు. ఇప్పుడది పన్నాలువందల రూపాయల జీతగాడి భార్య! మొన్న నొచ్చింది పచ్చగా తళతళలాడుతూ. కాలు కింద పెట్టనివ్వడు దాన్ని వాళ్ళాయన. పైన కట్నం ఇవ్వలేని వాళ్ళు అనేమంత అందమయినది కాదు ఆలోచిస్తే మన విజయ ముందు.'

'అమ్మాయి మళ్ళీ చదువుకోమ్మా, పిచ్చిపిల్లరూ ఇలాగే మాట్లాడుతుంటారులే పట్టించుకోకు' అన్నాడాయన ఆఖరి ప్రయత్నంగా.

లేచింది కాని ఆ అమ్మాయికీ అక్కడ నుంచి వెళ్ళడం ఇష్టంలేనట్టు అలానే నిలబడింది...

వాళ్ళదు చిరంజీవి 'మీ తరం వరకు పోయింది కాదనమూ. ప్రస్తుత కాలం మాది. మీరనుకునే పాయింటుతో ఇప్పుడు నలుగురం కుట్టించుకోగలం. మ్యూజియంలో వస్తువుల్లా వుండిపోయాయి మీలాంటివాళ్ళ భావాలు, అలవాట్లు. మాకున్న కోర్కెలు వేరు. మా చుట్టూ కొత్త కొత్త అందాలతో కనబడుతోంది ప్రపంచం. దాన్ని అనుభవించేందుకు తగిన సోమతు కావాలి. అది మాకిచ్చే ధన బలం మీకు లేదు. అందువలన మా శాయశక్తులా మమ్మల్ని ప్రయత్నించనీయండి.

'ఉన్నచోటు చాలును మీకు
ఇంకా వెనక్కి పోతామంటారు కూడా
మీలో కొందరు
ముందుకు పోతాం మేము.
ప్రపంచం మావెంట వస్తుంది'

అన్నారొక కవిగారు. ఓడిపోయిననాడు మనం అలవాటుపడిన మన మామూలు ప్రపంచం ఉండనే ఉంది. ప్రయత్నించడంలో తప్పేముంది?'

వెంకటావుగా రడిగారు 'నువ్వెప్పుడు చేసుకుంటావు పెళ్ళి?' అని.

'అంతా విని మళ్ళా మొదటికొచ్చారు బావగారు. భూవ్యాకర్షణశక్తిని అధిగమించి పోవాలంటే 'ఎస్కేప్ వెలాసిటీ' అని ఉంటుంది. గంటకి ఇరవయిఅయిదు వేలమైళ్ళ వేగంని దాటాలన్న మాట. అలాగే మనం ఈ మధ్యతరగతి నుంచి పైరకంలోకి మారాలంటే కూడా'—

'అవుతే ఆ ప్రయత్నం మీదే ఉన్నానన్న మాట. శుభం మన్యా నీ ప్రయత్నాలు చేసుకోగాని అందరికీ ఇవి బోధించకు. పుణ్యం ఉంటుంది.'

చిరంజీవి వెళ్ళిపోయాక అతను సృష్టించిపోయిన మాయని సాధ్యమయినంతవరకు తొలగించాలని ప్రయత్నం చేశారాయన. స్వశక్తి మీద, తన కాళ్ళమీద నిలబడి చేతనయితే బాగుపడాలిగాని ఇటువంటి అడ్డదారులా—వెధవ!'

పద్మావతికి కోపం వచ్చింది. 'ఆ శక్తి కూడా భగవంతుడే ప్రసాదించాలిగా!'

'అప్పను అంతా 'వాడు' చల్లగా చూస్తేనే, మనదేముంది?'

'అయితే అందంకూడా ఆయనిచ్చిందేగా!'

'ముమ్మాటికీ! ఏవాడో అదృష్టం నోసుకున్న వాళ్ళకే కను ఎక్కా లేరు బాగుందేది!'

'అటువంటప్పుడు 'నీకు అందం ఇచ్చాను. అదే నీకున్న గొప్ప అర్హత. దానికి నీ తెలివి జోడించి బాగుపడమని భగవంతుడు చెప్పాడని ఎందుకనుకోకూడదు?'

వళ్ళు మండిందాయనకి.

'పినతల్లి కొడుకయినా వాడికీ నీకూ బాగా పోలికలున్నాయి మొండి పిడివాదంలో. దేముడి దయవలన ఈనాడిలా ఉన్నాము. అదే చాలునన్న తృప్తి ఏందుకుండదు మీకు?'

'అది జీవితంలో స్థిరపడిన మనకుండాలి. జీవితంలో ఇంకా మొదటి మెట్టుమీదనే ఉన్నవాళ్ళు ఆశపడాలి. అందులో తప్పులేదు.'

'చూడు పద్మ, మీపద్ధతి ఏమీ బాగుండలేదు. లేని ఆశలకి పోవడంకన్న జీవితంలో దేనికీ లేమి అన్నది లేకుండా ఉంటే చాలునన్న తృప్తిని పెంచుకోవడం మంచిది. నిక్షేపంగా నా మేనల్లుడున్నాడు మన విజయకి.'

'గుమాస్తా ఉద్యోగమేగా!'

'పోని నీ తమ్ముడున్నాడు.'

'వాడూ గుమాస్తేగా, కాకపోతే బాంకులో!'

'పోని వీడు—ఈ చిరంజీవి ఉన్నాడు.'

'సరేలెండి, వాడికే బోలెడు ఆశలున్నాయి. పాపం వాడిని మనం పాడుచేయడం దేనికి చక్కటివాడు— వాడి ప్రయత్నం వాడిని చేసుకోనియండి.'

'వాడి ప్రాణానికి నా సంబంధం గొప్పదే!'

'అని మన ఉద్దేశ్యం'

నిస్పృహ కలిగిందాయనకి. 'నీ ఇష్టం పద్మా' అన్నాడు చివరికి విసిగి.

విస్మయంగా విజయ వంక చూసింది. ఆ అమ్మాయి నవ్వింది...

* * *

ఉమ వాళ్ళ ఇంట్లోకి వెళ్ళబోయిన విజయ మధ్య హాల్లో ఉమతోపాటు మరొక వ్యక్తి ఉండటం చూసి గుమ్మం దగ్గర తటపటాయించింది. ఎంతసేపటికీ తన రాకని ఉమ గుర్తించకపోవడంతో నెమ్మదిగా 'ఉమా' అని పిలిచింది.

ఆడుకొన్న చదరంగం బోర్డుమీదనుంచి తలెత్తి చూశారిద్దరూ. గుడ్లనీ అటువైపే లేపి స్థాణుబడ్డాడతను.

# పద్మవ్యూహం

అతనివంక ఒకసారిచూసి గబగబ బయటకు వచ్చి 'రా విజయా, అటుపోయి నా గదిలో కూర్చుందాం' అంది ఉమ.

ఆ మాటలు విన్న అతను గబగబ దగ్గరకొచ్చి 'ఇది స్వార్థం ఉమా, ఒక మనిషిని, అందులోనూ కేవలం శలవుమీదున్న మనిషి, దానికి తోడు ఇందాకనుంచి నీకు బోరు కొట్టకుండా నీకుకంపెనీ ఇచ్చిన త్యాగమూర్తిని వదిలి నీ స్నేహితురాలితో వెళ్లిపోవడం—బేస్ ఇన్‌గ్రాటిట్యూడ్!' అన్నాడు.

తప్పదన్నట్లుగా ముఖంపెట్టి లోపలికి తీసుకొచ్చింది విజయని. వస్తూనే 'ఈమె మా క్లాసుమేటు విజయ. ఈయన మా మామయ్య జానకిరాం. మిలిటరీలో డాక్టరుగా ఉన్నారు' అంటూ పరిచయం చేసింది ఉమ విజయని.

అతన్నిచూసి 'నమస్కారమండీ' అంటూ చేతులు జోడించింది విజయ.

'నమస్కారం కాదోయ్ండీ. ఇప్పటికే మీ టాపిక్ వచ్చింది' అన్నాడు జానకిరాం నవ్వుతూ.

'ఎందుకో' అంది ఖంగారుగా విజయ ఉమవైపు చూసి.

'మన పిక్నిక్ ఫోటోలు చూస్తున్నాడు మామయ్య—ఆల్బంలోవి. 'ఈవిడెవరు' అనడిగాడు నిన్ను చూపించి. నీ పేరు చెప్పాను' అంది ఉమ.

'ఏమని అడిగానో చెప్పవేం—జెలసీయా?'

'నాకేమిటట! మేమందరం విజయకు ప్యూడో బ్యూటీక్వీన్ అని పేరు పెట్టుకున్నాం. నువ్విచ్చే కాంప్లిమెంటేమిటి కొత్తగా!'

అతనిచ్చిన కాంప్లిమెంటేమిటో వినాలనిపించింది విజయకి. కాని అది చెప్పకుండా 'కాఫీలు తెస్తాను కూర్చో' అంటూ లేచింది ఉమ.

'అవ్వే, ఇప్పుడే తాగొచ్చాను ఉమా వద్దు.'

'నో— ఆగండి మీరు. అతిథి మర్యాద చేయాలి. అది రూలు. ఒకవళ్ళా ఇద్దరం అయ్యాము అతిథులం.'

ఉమ వెళ్ళిపోయింది లోపలికి, తననే అతను చూస్తూండటం గమనించి తల వంచుకుని కూర్చుంది విజయ.

'కాంప్లిమెంటంది—ఏమిచ్చానో వినాలని లేదూ మీకు' అన్నాడు నవ్వుతూ జానకిరాం.

తలెత్తి నవ్వుతూ 'ఎందుకుండదు?' అంది విజయ.

'ఈ చుక్కల్లో చంద్రుడిలా మెరుస్తున్న ఈ అమ్మాయెవరు? అనడిగాను. అప్పుడు చెప్పింది మీ గురించి. 'బాగుంటుంది' అన్న ఒక్కమాటే అంది. కాని అది చాలదు.'

'మరేమనాలో?'

'తాజ్ మహల్ ఎదురుగా నిలబడి ఏమంటారు?'

నవ్వింది విజయ. అప్పుడే కాఫీ తీసుకొచ్చింది ఉమ. కాఫీ తీసుకుంటూ జానకిరాంని పరికించి చూసింది విజయ. గ్రీకు దేముడిలా ఉన్నాడు. చెక్కినట్లున్న ముక్కు, బలమయిన ముఖం — చిన్నప్పుడెప్పుడో చూసిన బెనహా సినిమా గుర్తొచ్చింది.

కాఫీ తాగేసి పక్కనున్న బజర్ నొక్కాడు జానకిరాం. పనిమనిషి పరుగెత్తుకుంటూ వచ్చింది 'ఏమిటబ్బాయిగారూ' అంటూ.

'గబాలున వెళ్ళి గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్టు పెట్టె పట్టుకురా.' అని డబ్బులిచ్చాడు.

అది వెళ్ళిపోయాక 'మావాళ్ళ ఇంట్లో ఇటువంటి డిసిప్లిన్ ఎప్పుడయినా చూశారండి మీరు. మనం ఉన్నన్ని రోజులూ ఇంతే. కనుసన్నలలో మెలగాలి. ఎంతయినా మిలిటరీవాడిని కదండీ!'

'దానికెంత ఖర్చవుతుందోకూడా అడుగు విజయా. దాన్నిబట్టే ఈయనకి గౌరవం. లేకపోతే ముఖం చూసేదెవరుట?' అంది అప్పుడే లోపలికి వస్తున్న పార్వతి.

'నా పద్ధతేమిటో తెలుసా మిస్ విజయా—మిస్ అన్నది కరెక్టే కదూ! దట్స్ గుడ్. వెనకటికో చిత్రకారుడు తన స్నేహితుడయిన ఒక డాక్టరుగార్ని పిలిచి తను గీసిన బొమ్మని చూపించాడుట. ఆ డాక్టరుగారు బొమ్మవంక నిశితంగా చూసి 'బాగా ముదిరిపోయిన ఎనీమిక్ కేస్' అన్నాడుట. ఆ గీసినవాడెవడో అబ్బాయిని గోలపెట్టి ఉంటాడు...ఇంతకీ నేను మొదలెట్టిందెక్కడో!'

'మిస్‌దగ్గర ఆగావు' అంది పార్వతి.

'థాంక్స్. అలాగే మనుష్యుల్ని చూస్తూనే జాతకాలు చెప్పగలను నేను...అవునూ అసలు ఇదంతా ఎందుకొచ్చింది?'

'నీ పద్ధతులేమిటో విజయకి వివరిస్తున్నావు' అంది పార్వతి మళ్ళీ.

'థాంక్స్. మొత్తానికి చాలా సహాయం చేస్తున్నావు సుమీ! ప్రయివేటు ప్రాక్టీసు పెట్టాక నిన్ను ఆపరేషన్ థియేటర్లో నర్సుగా వేసుకుంటాలే... అయాం సారీ మళ్ళీ ఎక్కడున్నానో మరచిపోయాను. ఎవ్వరూ సహాయపడకండి సార్...ఆ కరెక్ట్ నా పద్ధతండి విజయగారూ, ఖర్చుపెట్టగలిగిన స్తోమతున్నప్పుడు జీవితాన్ని అనుభవించాలి. అందుకనే నేను శలవుమీదున్న ఈ రెండునెలలూ మా అక్కయ్యని కాని, వీళ్ళనిద్దరిని కాని—ఎవ్వరిని కష్టపడనియ్యకుండా నౌకర్ని, వాకర్ని ఏర్పాటు చేశాను. ఈ సుఖం అలవాటుపడ్డాకనయినా మా బావగారు కొంచెం ఖర్చుపెట్టటానికి కలవాటుపడతారేమోనని నా ఆశ. కాని నే వెళ్ళిన మర్నాడే అందరికీ ఉద్వాసన చెప్పేస్తారాయన.'

'అవును, విజయా, ఈయనకేం బ్రహ్మ

## సినీ చిటపటలు

సెక్సులేనిఫిల్ము ఎక్కులెంటుగాదు
కథయు పాత్ర పుష్టికల్గియున్న
రంభలేని సభకు రాణింపులేదురా
సినిమకనెదు నరుడ కనర నిజము.

ముద్దుపెట్టుకొనెడి ముద్రలభించెరా
వెండితెరలమీద వింత ఏల?
సెక్సుబోర్డు వచ్చె సెన్సారుమాయమై
సినిమకనెదు నరుడ కనర నిజము.

అభినయంబుగాదు హావభావముగాదు
గాత్రశుద్ధిగాదు పాత్రగాదు
నటతి నటునకన్న వంపుకే విలువాయె
సినిమకనెదు నరుడ కనర నిజము.

తెలుగునైనతేట తెనుగులో వ్రాసిన
పాటకేల యితర భాషబాణి
అనుకరింపకున్న ఆంధ్రత్వ మబ్బదా?
సినిమకనెదు నరుడ కనర నిజము.

ఎంతమంచియున్న నెదిరింప నొక్కండె
ఎత్తునుండి పడినసేమిగాదు
సినిమ హీరోముందు చిత్తురా నెవ్వైన
సినిమకనెదు నరుడ కనర నిజము.

—కె. కె. శాస్త్రి

వారి. తినేవాళ్ళు వేరు. జీవితాన్ని అనుభవి స్తున్నాడు. నాన్నగార్నికూడా అలాగే ఖర్చు పెట్టనంటే ఎలా? ఆయనా అవసరం మాత్రం ఏముందట? ఇంటిపోషణ్ని ఈ మాత్రం జవాబుకే అంతసేపే సౌకర్యా లెందుకనే?'

'ఆల్‌రైట్ ఆల్‌రైట్ — చెప్పడంవరకే నా వంతు. సుఖపడమని చెబుతారేగాని పెన్నసే వాళ్ళని ఎవ్వర మేం చేయగలం చెప్పండి విజయగారూ! అయినా అసలు 'కష్టపడటమన్నది గొప్ప త్యాగంతో కూడు కున్నది, ఆడదై పుట్టినందుకు మనం త్యాగాలే చేయాలి' అని అనుకుంటారేమో ఆడవాళ్ళు.'

'నువ్వు—త్యాగాలనిగురించి మాట్లాడు తున్నావా! గొప్ప వింత!... అందుకనే వూ గదిలో మేం కూర్చుని కబుర్లు చెప్పకుండా మనుకున్నది. రా విజయా పోదాం.'

ఆయిష్టంగానే లేవబోయింది విజయ.

ఖంగారు పడ్డాడు జానకిరాం. 'పోనీలే ఉమా, సంధి చేసుకుందాం. మీ నాన్నని, ఆడవాళ్ళని ఆ మాటకొస్తే ఎవ్వరినీ ఏమీ అనను సరా! నన్నొదిలిపోకండి. ఏదో కళ కళ్ళాడుతూ ఆడపిల్లలుంటారు కదాని నే వస్తే...సారీ సారీ లేవకండి. అటువంటి మాటలేం మాట్లాడను సరా—కాసేపు ఈ

# పద్మవ్యూహం

కష్టాలే తెల్చిబందా అనుకోండి.'

'అసలు నీకు నీతోపాటు చదువుకున్న వాళ్ళెవరో ఉన్నారుగా ఊళ్లో కార్లు మేడలు ఉన్నవాళ్ళు—వాళ్ళతో పోటీ పెట్టు కోక మాతో ఏమిటి సిల్లీ! ఏమక్కయ్యా వాళ్ళయన్ని రాసియదా అసలు' అంది పార్వతి.


'కళ్ళు కద్దుకుంటారు నన్ను.'

'అక్కడితో పొమ్మని!'

'వ్వాట్?'

'అవేలే, పోరలిని ఎంతసేపుందుతారు దగ్గర—కళ్ళకద్దుకునేదాకానే! ముచ్చటపడి ముట్టుకుంటే కాలదూ!'

'ఏమిటోయ్ మరీ పందెపు కోడిలా మీది మీదికి ఉరుకుతున్నావు. ఈ పళంగా ఊళ్ళోకి వెళ్ళానంటే అరఘంటలో నాలుగు కార్లు వెంటబెట్టుకొని రాగలను. మన వరపతి, మనం తిరిగే సర్కిల్ ఎటువంటిదో తెలియక మాట్లాడుతున్నావు అర్భకు రాలివి. నాతోపాటు మెడిసిన్ చదివినవాళ్ళు నలుగురున్నారండి విజయగారూ ఈ ఊళ్ళో కాకపోతే—పేషంట్లు సంపాదనల్లో ఉన్న వాళని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక




సాయంత్రం తంపూలు వెళ్ళి రోజుకొకడి కార్లో తిప్పుకుంటాను'

'ఈ రెండు నెలలూ నీ బాధపడలేక విష్ణు వెడతాను అని వాళ్ళు దేముళ్ళకి మొక్కుతుంటారు.'

'నువ్వూరుకోవే పార్వతీ, రా విజయా మనం పోదాం. ఈయనకి మనలాంటి వాళ్ళే దొరకాలి తన ప్రజ్ఞలు చెప్పుకునేందుకు.'

'మళ్ళీ మొదలు—చదువుకునే రోజుల్లో, నా మాటలంటే అంతా పడి చచ్చేవాళ్ళు... సర్లే మాట్లాడను లోపలికి వెళ్ళి కారమ్స్ బోర్డు పట్టుకురా — లేకపోతే రమ్మీ ఆడదాం కార్డ్సు ఉన్నాయా. నీకుండి మీకు వచ్చా?'

'పెద్దగా రాదండి.'

'పర్వేదు లెండి. అందరం అదే స్థాయి వాళ్ళం. ఇంతకీ రాని రానన్నా లేక కార్డ్సా?'

'మొదటిది బాగానే వచ్చును. సరిగా రానిది రెండవది.'

హుషారుగా ఈలేశాడు జానకిరాం. 'అయితే బోల్డ్ దగాం. నేను విజయగారు, మీ అప్పచెల్లెళ్ళు—కవాన్.'

ఉమ అతని వంక చుర చుర చూసింది. 'సినిమాకి వెడదామన్నప్రగా టయిమయి పోలా? ఇప్పుడు మళ్ళీ బోర్డెందుకు' అంది విసుగ్గా.

'అవునండి. ఈ రోజు మేమంతా సినిమాకి వెడుతున్నాం. మీరూ రావాలి— ఎటూ కాలేజికి శలవేగా!' అన్నాడు జానకిరాం విజయతో.

'నేనెందుకండి?'

'అదేంటాయి. మా ఉమ, పార్వతి; ఉద్యోగాలలో నూ నడుస్తు జవాబు తరలి వస్తోంది. నా దగ్గర పదినెలలపాటు డబ్బు ఇచ్చుండి పోతుందిట. ఈ రెండు నెలల్లో ఖర్చు పెట్టించాలంటారు మా వాళ్ళు.'

విజయ ఉమవంక చూసింది 'వెడదాం రా' అంటూ అవునన్నట్లు ఏమీ పట్టనట్లుగా.

'ఏలా కాదు 'మీరొంటే మేమూ వస్తాము' అను పార్వతి నువ్వు మాటంటే ఆవిడ వస్తుంది'

అతని వంక చిరాగ్గా చూసి 'నువ్వు ఆనేశావుగా నా బదులు' అంది వ్యంగ్యంగా.

విజయ లేచిపోయింది.

'థేంక్స్' అన్నాడు జానకిరాం ఆమె

వంకనే మాన్పు?

'సరే మీ ఇష్టం'

'మీ ఫాదర్ వాళ్ళేమయినా ఖంగారు పడతారేమో' అంది పార్వతి.

'ఏమీ అనుకోరు. కావాలంటే నేవెళ్ళి చెప్పేస్తాను' అన్నాడు జానకిరాం.

'నీకు తెలుసా వాళ్ళ ఇల్లు?' అడిగింది పార్వతి.

నవ్వేశాడు జానకిరాం 'ఇదుగో పార్వతీ, నువ్వు నన్ను మాటల్లో పడగొడదామని ప్రయత్నించడం మానుకో – అదినీకే మంచిది'

'అహా అదికాదులే, పెద్ద తెలిసిన వాడిలా అంటేను అడిగాను'

'అవునూ అసలా మాటకొస్తే నిముషాల్లో కనుక్కుంటాను వాళ్ల ఇల్లు తెలుసా?'

'అదే ఎలాగని!'

'ఆల్ రైట్ విను. రోడ్డుమీదికి వెళ్ళి కాలేజీలో చదువుతున్నారన్న అనుమానం కలిగిన కుర్రాళ్ళని ఇద్దరు ముగ్గుర్ని అడుగుతాను మీరే కాలేజి అని ... ఒక్కడయినా మీ కాలేజి వాడుగ పడకపోడు. అప్పుడు 'మీ కాలేజీలోనే చదువుతోంది ఫలానా విజయ — ఇల్లు తెలుసటోయ్ బ్రదర్. నేను వాళ్ళ బంధువునిలే' అంటే అదొక పెద్ద అవకాశంగా వాడు నన్ను వెంటేసుకుని మరీ తీసుకు వెడతాడు వీళ్ళ ఇంటికి. ఇటువంటి వాళ్ళ ఇల్లు అందరికీ గుర్తుంటుంది. ఇటువంటి వాళ్ళ పేరు అందరూ స్మరిస్తుంటారు.'

ఉమ పార్వతి వంక చూసింది 'ఏదయినా తెగేదాకా లాగుతావే నువ్వు' అంది విసుగ్గా.

నవ్వాడు జానకిరాం. 'చూశావా ఇంత జీనియస్ని గుర్తింపు లేక రాలిపోతున్నాను'

'తెలివికి గుర్తింపుండక కాదు. ఆ తెలివి మంచి మార్గాన పనిచేయక ఇలాగయి పోయావు.'

'ఎలా అయిపోయాను? నాకేం తక్కువ. చప్పట్లు కొడితే పదిమంది ఆడపిల్లల తల్లిదండ్రులు వస్తారు ఈ క్షణంలో'

'కొట్టేందుకా?'

ఉమకి సహనం చచ్చిపోయింది. విజయ ఇదంతా సరదాగా వింటుండటం చూసి ఆ అమ్మాయికి కోపం వచ్చేసింది 'నోరు మూస్తావా లేదా పార్వతీ?' అంది.

ఉమకి జేరగానే తన టికెట్టుకి జానకి





ఉత్సాహవంతులుకండి... లాలిత్యం పొందండి...
రోజంతా శోభ చేకూర్చుకోండి!

మీకు రోజంతా శోభ చేకూర్చుటలో సహాయపడే చార్మిస్ టాల్క్‌తో, చల్లగా, సేదదేరి ఉండండి. చార్మిస్ యొక్క ఆనందప్రదమైన పరిమళం మిమ్మల్ని సేదదేర్చుటలో ఇంద్రజాలములా పని చేస్తుంది... మిమ్మల్ని ఉత్సాహవంతుల్ని చేస్తుంది. శోభాయమానమైన లావణ్యం మీకు చేకూర్చుతుంది.




చార్మిస్
టాల్కమ్ పౌడరు
ఆనందప్రదమైన
వాసన కలిగియున్నది

HTP.G.17 TL

# భక్తుని పరమ సంకల్పం



ధర్మపథం. ఇబసు వెంకటరమణయ్య

నిజమైన భక్తుడికి భగవంతుని సేవ తప్ప మరొక విషయంపై అభిలాష, ఆసక్తి ఉండవు. అతని పరమ సంకల్పాన్ని గురించి భాగవతంలో ఈ విధంగా చెప్పబడి ఉన్నది—

'వాణీ గుణానుకథనే శ్రవణౌ కథాయాం
హస్తౌ చ కర్మసు మనస్తవ పాదయోర్నః,
స్మృత్యాం శిరస్తవ నివాస జగత్ప్రణామే
దృష్టిః సతాం దర్శనేఽస్తు
భవత్తనూనామ్.'

'ఓ భగవంతుడా! నేను పలికేమాటలు కేవలం నీ గుణాలను కీర్తించడానికే ఉపయోగపడుతూ ఉండాలి' చెవులు ఎప్పుడూ నీ కథలను వినుటయందే ఆసక్తములయి ఉండాలి. నా చేతులు నీకు కావలసినపనులు చెయ్యడానికే ఉపయోగపడుతూ ఉండాలి. నా మనస్సు ఎప్పుడూ నీ పాదాలవయినే లగ్నమయి ఉండవలెను. నాతలపు లెప్పుడూ నిన్నుగురించిన ఆలోచనలయి ఉండాలి. నా శిరస్సు నీవు నివసించే లోకానికి నమస్కారం చెయ్యడంలోనే—అనగా — అవైపు వంగి ఉండడంలోనే లగ్నమయి ఉండాలి, నాచూపు సర్వదా నీయొక్క వివిధములైన అర్చావతారాలను చూచుటయందే ఆసక్తమయి ఉండాలి' అని దీని అభిప్రాయం.

మానవుని ఇంద్రియాలలో కొన్ని జ్ఞానేంద్రియాలు : కొన్ని కర్మేంద్రియాలు. నిత్యజీవితంలో వీటి అవసర మెంతైనా ఉన్నది. ఇవి తమతమ ధర్మాలను నెరవేర్చక పోతె ఏపనీ జరగదు.

అయినా— కొందరు వీటిని స్వంతానికి ఉపయోగించడానికి విముఖులై ఇతరులకు సహాయం చెయ్యడానికే నిశ్చయించి, తమ శక్తికొలదీ అందుకు పాటుపడతారు. పరులకు ఉపకారం చెయ్యడం కూడా స్వార్థమే అవుతుంది— ఏమంటే—దానివల్ల లభించే పుణ్యం — ఉపకారం చేసినవానికే చెందుతున్నది.

అలా కాకుండా తన అవయవాలను భగవత్సేవలోనే వినియోగించే పద్ధతి అత్యుత్తమమైనది. 'తత్కురుష్వ మదర్పణం' అని ఏపని చేసినా—దాన్ని భగవదర్పణంగా భావించడమే ఉత్తమమని భగవద్గీత చెప్తూ ఉన్నది.

తాను చేసే పనులన్నీ భగవదర్పణంగా చేయడమే ఉత్తమ పద్ధతి నిజమైన భక్తునియొక్క పరమ సంకల్పం అదే!

---

రాంకి తప్పించుకోబోయింది విజయ. అతను వదల్లేదు. అంటూనే ఆమెని ఒక పక్కకి తీసుకు వెళ్ళి 'నాకెంతో ఆనందం కలిగించే విషయం మీ టికట్లు కొనడమే! మిగిలిన వాళ్ళంతా ఇలా కొనడం నా డ్యూటీ అను కునే వాళ్ళు కనుక!... నాకా ఆనందం దక్కనీయండి.'

'అవుననుకోండి అయినా నేనెట్లు నా స్నేహితులనే కొననివ్వను'

'అటువంటి ఆలోచన కూడా రానివ్వకండి. మనిద్దరం కావాలంటే కలిసి ఏడడుగులు వేద్దాం రండి.'

## పద్మవ్యూహం

'ఎందుకో?'

'ఇంతక్రితం స్నేహితులం కామనుకుంటే ఏడడుగులు వేశాకనయినా అయిపోతాం. మరో ఏడు వేశామంటే అంతకన్న ఎక్కువ వాళ్ళం అయినా అయిపోవచ్చును. అప్పుడు నేనే మీ టికట్లు కొనాలిసి ఉంటుంది.'

నవ్వింది విజయ. 'కొందరికి నవ్వు గిఫ్ట్' అన్నాడు జానకిరాం.

వీళ్ళనిద్దరినీ చూసి గబగబ దగ్గర కొచ్చింది ఉమ. 'ఏమయిపోయిందా విజయ అని చూస్తున్నాను...ఏమిటి నీకేదో ప్రయివేటు చెబుతున్నట్టున్నాడు.'

'ఉమ మంచిది, పార్వతి గడుసుది'. అని చెబుతున్నాను.

మనమేం సర్టిఫికేటు ఇవ్వనవసరం లేదు. కబుర్లు చెబుతూ నిలబడి పోయావు టికట్లు కొనవేం.'

'ఇంకా బుకింగ్ తెరవలేదు. వ్యాట్ని వదలేదు కూడా.'


సినిమా అయిపోయాక విజయని రిక్షా ఎక్కించి ఆమెని వాళ్ళ ఇంటి దగ్గర దింపి మరీ వెళ్ళాడు జానకిరాం. వెడుతూ వెడుతూ 'రేపు మీ కోసం ఎదురు చూస్తుంటాం' అని నవ్వి 'సిగ్గుపడకుండా చెప్పాలంటే ఎదురు చూసేది నేనే!' అన్నాడు.

భోజనం చేసి పడుకుందన్న మాటే గాని విజయకి కళ్ళుమూసినా తెరిచినా జానకిరామే అగపడుతున్నాడు. 'ఇంటర్వెల్‌లో ఉమ, పార్వతి హాల్లో లేనప్పుడు డ్రింకులు తెప్పించి బాటిల్ స్వయంగా తనకిచ్చాడు ... మళ్ళీ తాగేశాక తన చేతిలోంచి ఖాళీసీసా అతనే అందుకున్నాడు. 'కుర్రాడిని రానీయండి వాడికిస్తాను' అంది తనక్కడకి. అప్పుడు తన మీదికి వంగి మెల్లిగా అన్నాడు 'చెప్పాగా— నాకు ఆనందం కలిగించే పనులు చేయడంలో మీరు అడ్డు రాకండి. ఆ మాట కొస్తే ఈ సీసాకి డబ్బు కట్టేసి పట్టుకు పోవాలని ఉంది తెలుసా' అని.

తనకెక్కడలేని సిగ్గు వచ్చింది అతని ధోరణికి. అతని ఆ మాట, వంగినప్పుడు తనని కమ్ముకున్న సెంటువాసన తనకేదో మత్తు చల్లాయి.

గుమ్మంలోంచి ఇదంతా చూసినట్టుంది పార్వతి. ఉమకేదో చెప్పింది ఉమ గబగబ వచ్చి తనపక్కన కూర్చోవడం తనకి నవ్వునే తెప్పించింది. ఉమ ముఖం చిట్లించుకోవడం తను చూడకపోలేదు కూడా. ఆ అమ్మాయిని చూసి జాలి కూడా పడ్డది. అక్కడికీ తను అవన్నీ గమనించే ప్రవర్తిస్తోంది. కాని అతనే...' నవ్వుకుంటూ నిద్రలోకి జారిపోయింది విజయ.

(ముగింపు పైవారం)



పెద్దకథ

# పద్మవ్యూహం

సింగరాజు రామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

మర్నాడు సాయంత్రం వెడితే ఉమా వాళ్ళు బాధపడతారేమో అనుకుంటూనే బయలుదేరింది వాళ్ళింటికి విజయ. గుమ్మంలో కారు ఆగి ఉంది. పక్కనే నిలబడి ఉన్నారు జానకిరాం ఫుల్‌సూట్‌లో అంతెత్తు మనిషి అలా నిలబడి ఉంటే 'ఆజాను బాహువుకి నిర్వచనం ఇతనే కాబోలు'ననిపించింది విజయకి.

'రండి రండి ఇంత ఆలస్యమా? జీవిత కాలమంతా మీకోసం నిరీక్షణలోనే గడిచేట్టుందే నాకు' అని నవ్వుతూ 'లాభం ఉంటుందంటే మహానందంగా వెయిట్ చేయగలను సుమండీ' అన్నాడు మెల్లిగా.

ఒళ్ళంతా సిగ్గుపడిపోయింది విజయ. 'నిద్రపట్టేసింది' అంది.

'అదృష్టవంతులు. నాకు నిన్న సాయంత్రం సరిగా ఇదేవేళనుంచి కంటికి కునుకు లేదు. నిద్ర నాదగ్గరకు రానంటోంది ఏం చేయమంటారు?' అన్నాడు ఆమె కళ్ళలోకి చూస్తూ.

ఉమ వచ్చింది అంతలో. 'చాలా సేపయిందా వచ్చి' అంది.

'వచ్చి చాలా సేపయినా నాకిప్పుడేలా ఉంది' అన్నాడు జానకిరాం!

ఉమ ముఖం చిట్లించుకోవటం చూసి 'ఇప్పుడేనోయ్, లోపలికి రాబోతూంటే ఈయన అగపడ్డారు. చాలా సేపయిందంటారేం?'

'ఈరోజా ఉమ. పార్వతి మీరు నేను— పార్టీని తగ్గించేశాం!'

'కారు ఎవళ్ళది ఉమా?' అడిగింది విజయ.

జానకిరామే అందుకున్నాడు. 'నాతోపాటు చదివాడులెండి భాస్కరుడు, వాడు ప్రయివేటు

ప్రాక్టీసు చేస్తుండటం వలన కారు, మేడ భార్య అమర్చుకున్నాడు. నాకింకా ఏదీ అమర లేదు'

'మీరూ అలాగే చేయలేకపోయారా?'

'ఇందాకటి వరసలో ఆఖరుది ముంచు వస్తే మిగిలినవి ఎంతసేపండి. బోర్డు పెట్టిన రెండేళ్ళలో సంపాదించవచ్చును ఈరోజుల్లో. ప్రతి వాళ్ళకి డాక్టరు దగ్గరకు పరుగెత్తడం ఫాషనయి పోయిందిగా!'

అందరూ కలిసి సముద్రం దగ్గరకు వెళ్ళారు కారుమీద.

'సముద్రానికి ఇంత దగ్గర్లోనే ఉండ గలగడం మీ అదృష్టం. చూడండి ఎంత అందం ఉంటుందో—ప్రకృతిలోని చైతన్యం అంతా కనబడుతుందిక్కడ' అన్నాడు జానకిరాం.

విజయ మాట్లాడలేదు.

పార్వతి అంది 'అందమయినదేకాని ఎంత అందమయినదో అంత క్రూరమయినది కూడా—ప్రాణం పూర్తిగా పోతేగానీ బయటికి వదలదు. అవసరం అయిపోయాక క్షణం ఉంచుకోదు, అందముండి ఏం లాభం?'

'వేదాంతం మాట్లాడుతోంది లెండి మా మేనకోడలు. శివుడి గురించి తపస్సు చేయాలిగా మరి పేరు పెట్టినందుకు!'

'వేదాంతం అన్నదేమిటంటావు? జీవితాన్ని తరిచిచూసి అనుభవించిన వాళ్ళు చెప్పినది. జీవితసారం అన్నమాట. అనుభవం లేనివే చెప్పినదేదీ నిలవదు. అనుభవం మీద చెప్పినదాన్ని లక్ష్యపెట్టకపోతే నష్టం కూడా' అంది ఉమ.

'సర్లెసర్లె, సరదాగా ఇక్కడికి వచ్చాం మనం రండి మిస్ విజయా, వాళ్ళిద్దరూ తాత్వికచింతన వగయిరాలు మాట్లాడుకుంటూ ఉంటారు మనం అలా తిరిగి వద్దాం'

విజయ కదలలేదు.

పార్వతి వాళ్ళిద్దరివంక చూసి అలలకేసి కదిలింది. అక్కడ పీతలు చేసుకున్న బొరియలమీదికి నీరువచ్చి వాటిని ముంచేస్తోంది! మళ్ళి నీరు వెళ్ళిపోగానే పీతలు వాటి ఇళ్ళు వెతుక్కుంటూ తిరుగుతున్నాయి. వాటిని చూస్తూండి పోయింది పార్వతి.

శంఖాలు ఏరుకుంటూ తిరుగుతోంది ఉమ.

'ఈ సరుగుడు చెట్లకేసి ఎప్పుడయినా వెళ్ళారా మీరు విజయా, రండి ఎంత బాగుంటుందో చూద్దురుగాని బారులు బారులుగా వేస్తారు వాటిని. పెద్దవయ్యాక వరసగా బోలెడు స్థంబాలు పాతినట్టు అగపడుతుంది. అసలు నాకనిపిస్తుంటుంది. ఈ సరుగుడు చెట్లబదులు జీడిమామిడి వేస్తే చాలా లాభం అని... చూశారు ఇక్కడి వాళకిది పిక్నిక్ స్పాట్, నా చిన్నప్పుడు భోజనాలుగాని, ఫలహారాలుగాని తెచ్చుకుని తినేవాళ్ళ మిక్కడ.'

కబుర్లు చెబుతూ నడుస్తున్నాడు జానకిరాం. తెలియని ఆందోళన కలుగుతున్నా అతన్ని అనుసరిస్తోంది విజయ. కొంతసేపటికి తెప్పరిల్లి చూస్తే తాను జానకిరాంతో ఒంటరిగా చెట్లమధ్యన ఉందన్న విషయం గ్రహించింది. చిన్న గుబురులాంటిది తామిద్దరికీ సముద్రం కనబడకుండా చేస్తోందన్న సంగతికూడా తెలుసుకుంది.

'చూడండి విజయా దేముడి ఉనికిని నమ్మనివారు కూడా జాతకాలు, రేఖలు నమ్ముతారు. నేను గ్రహించినంతవరకు చేతిలోని మన రేఖలు భగవంతుడు ఊరికినే పెట్టలేదన్నది. కొంతవరకు చదివాను వాటిగురించి. ఏదీ మీ చేయేది' అంటూనే ఆమె ఎడమచేతిని చొరవగా తీసుకుని తన అరచేతిలో పరిచాడు.

కాసేపు పరీక్షగా చూసి 'చాలా మంచి లైఫ్ మీది. అసలు మీచేయి చూస్తేనే ఎవరయినా ఎగిరి గంతేసి పెళ్ళి చేసుకుంటారు మిమ్మల్ని...మీకు ఇద్దరు పిల్లలు' అని ఆమెవంక చూశాడు నవ్వుతూ.

సిగ్గుతో తలవంచుకుంది విజయ. బుగ్గలు ఎరుపెక్కాయి.

'మీకు అతిత్వరలో వివాహ మవుతుంది. అందమయినవాడు, సహృదయుడు మిమ్మల్ని దేవతలా చూసుకునేవాడు వస్తాడు మీకు, మీకు కారుంటుంది, మేడ ఉంటుంది. చేసుకోబోయేవాడు వైద్యవృత్తి...'

ఫక్కున నవ్వింది విజయ.

గబాలున దగ్గరకు లాక్కున్నాడామెని. అతని చేతుల్లోంచి తప్పించుకునే ప్రయత్నం చేయలేదామె. దగ్గరకు ఇంకా దగ్గరకు తీసుకున్నాడామెని.

వెనక వీపుమీద ఏదో తగిలినట్టయితే వెనక్కి తిరిగాడు. బంతిపడి ఉంది వెనక. ఆ వెనకగా ఆయాసపడుతూ వస్తోంది పార్వతి!

చటుక్కున వదిలేశాడు విజయని.

'రా విజయా, చీకటి పడుతోంది. ఇంటికి పోదాం' అంటూనే ఆమె చేయి పుచ్చుకుని బరబర తీసుకువెళ్ళిపోయింది పార్వతి.

తిరిగి వస్తుంటే బలవంతంమీద విజయని ముందుసీట్లో తనపక్కన కూర్చో పెట్టాడు జానకిరాం. ఒకచేత్తో స్టీరింగ్ పట్టుకుని ఒకచేత్తో సిగిరెట్టు తాగుతూ అతను స్పీడుగా డ్రయివు చేస్తుంటే విజయకి హిందీ సినిమాల్లోని తన అభిమాన హీరో కళ కగపడ్డాడు. అయితే ఉమ, పార్వతి ఇద్దరూకూడా దారిలో ఏమీ మాట్లాడకపోవడం ఆమెని కొంచెం ఇబ్బందిలో పెట్టింది. తనేదో తప్పు చేసినట్టు వాళ్ళు తనవంక చూడడం ఆమె మనస్సుకి కష్టాన్ని కలిగించింది. ఎప్పుడెప్పుడు ఇంటిక వెళ్ళిపోదామా అన్నంత ఆత్రుతతో కారు దిగగనే 'మరినే వెడతున్నాను ఉమా' అంది.

'అలాగే పార్వతిని వచ్చి మీ ఇంట్లో దింపమంటావా?'

'అక్కర్లేదు రోజూ ఎవరొస్తున్నారట నాకు సాయం' అని బయలుదేరేంతలో చేయి పుచ్చుకుని ఆగమన్నట్టుగా చూశాడు జానకిరాం. ఉమ, పార్వతి లోపలికి వెళ్ళిపోగానే 'ఒక్కసారి నా వెంటరా క్షణంలో వెళ్ళిపోదాం' అన్నాడు.

'ఏమయినా అనుకుంటారు వాళ్ళు! నేను వెళ్ళిపోగలను మీరు రానవసరం లేదు.'

'ఒకరనుకుంటారని మనం ఎన్నాళ్ళు భయపడతాం విజయా, రండిరండి' అంటూనే ఆమె చేయి పుచ్చుకుని బరబర పైకి లాక్కు వెళ్ళిపోయి నేరుగా తనగదిలోకి తీసుకు వెళ్ళిపోయి తలుపులు ఓరగా వేసేశాడు. ఏమి జరుగుతోందో ఆమెకి తెలిసేలోపలే అతని కౌగిట్లో ఇమిడి పోయింది. ఆమె పెదవులమీద బలమయిన అతని పెదవులు ఆనాయి!

'విజయా!' అన్న పిలుపుతో విహ్వలవ అతన్ని వదిలించుకుని దూరంగా జరిగింది విజయ

గుమ్మంలో పార్వతి నిలబడి ఉంది.

'వ్హాట్' అన్నాడు కోపంగా జానకిరాం.

'నిన్నుకాదు — విజయని! అక్కయ్య పిలుస్తోంది విజయా నిన్ను' అని విజయ కదిలేదాకా అలానే నిలబడి తరువాత ఆమె వెనక నడిచింది పార్వతి.

గది గుమ్మంలోనే నిలబడి తననే నిశితంగా చూస్తున్న ఉమని చూడలేక తల దించుకుంది విజయ.

'ఇటువంటిది జరుగుతుందనే పార్వతిని పంపించాను....లోపలికి రా' అంది కోపంగా ఉమ.

లోపలికి వెళ్ళాక అదే స్వరంతో 'మా మావయ్య మంచివాడు కాదు విజయా, మర్యాదవితో మరీ చనువుగా ఉంటున్నావు' అంది.

విజయ ఏమీ మాట్లాడకుండా ఆమె ముఖంలోకి చూసింది. అక్కడామెకు బాధ ప్రస్ఫుటంగా అగపడింది. జాలేసింది విజయకి. వెనక్కి తిరిగి వచ్చేస్తుంటే జానకిరాం నిలబడిఉన్నాడు వీధిలో.

'కారెక్కు నిన్ను డ్రాప్‌చేసి మా భాస్కరుడికి కారు వప్పచెప్పి వస్తాను. లేకపోతే వాడిక్కారు ఇచ్చేసి సరదాగా నడుచుకుంటూ మీ ఇంటికి వెడదామా' అనడిగాడు నవ్వుతూ.

విజయ అతనివంక చూసి తటపటాయించుకుని 'ఏం అక్కరలేదు లెండి నే వెళ్ళిపోతాను' అంది.

'వ్హాట్? అంతలో మారిపోయా వేమిటి' అని దగ్గరగావచ్చి నవ్వుతూ, 'నేను మంచివాడిని కానని చెప్పిందా ఉమ మీకు. లేక పార్వతి చెప్పిందా' అనడిగాడు.

ఆశ్చర్యపోయింది విజయ. 'ఉమ!... ఎలా తెలుసు?'

ఫకాలున నవ్వేశాడు. 'ఎప్పుడూ జరిగే దేగా ఈ తంతంతా! రేపు వివరించి చెబుతాగాని రిక్షాపిలుస్తాను అందులో వెళ్ళిపో. లేకపోతే మరీ ఏడ్చి ఈరోజు నాకు అన్నంకూడా పెట్టరు.'

విజయకి దారంతా ఆలోచనలతోనే సరిపోయింది.

మర్నాడు సాయంత్రం జానకిరామే విజయ ఇంటికి వచ్చాడు. 'మవ్వు వాళ్ల ఇంటికి వస్తే వాళ్ళు ఖంగారు పడుతున్నారని నేనే వచ్చాను.'

విజయ అతన్ని పద్మావతికి పరిచయం

# పద్మవ్యూహం

చేసింది. 'నే చెప్పలే, ఉమ వాళ్ళమావయ్య ...డాక్టరుగారు' అని.

'అయితే చెప్పవన్న మాట నాగురించి. దట్సగుడ్. మీ అమ్మాయి చాలా మంచిదండి. పాపం అమాయకురాలు, నిన్నను మావాళ్లేదో అంటే బాధపడిపోయింది.'

'నేనేం బాధ పడ్డాను? అయినా ఉమ అన్నది నీగురించేగా!'

'ఏమందేమిటి?' అడిగింది. పద్మావతి. ఆవిడకి జానకిరాం, విజయ అలా పక్కపక్కగా నిలబడి మాట్లాడుతుంటే చాలా ముచ్చటగా ఉంది.

'ఏముందండీ ఈవిడకిది కొత్తగాని నాకు మామూలే! ఈ రెండు నెలలపాటు నా చుట్టూ ఇలా గోడకట్టలేక నానా యాతనా పడతారు.'

'ఏమిటో అర్థం కావడంలేదు మీ మాటలు' అంది విజయ.

పద్మావతిక్కూడా అర్థం కాలేదు. ఆమాటే చెప్పింది కూడా.

నవ్వాడు జానకిరాం. 'రోజూ వాళ్ళని చూస్తున్నా గ్రహించు కోలేదు మీ అమ్మాయి—చెప్పాగా అమాయకురాలని. అది కాదు విజయా. నేను సంవత్సరానికి రెండు నెలలు శలవుమీద వస్తాను. మావాళ్ళ ఉద్దేశ్యం ఏనాటికయినా నేను ఉమ, పార్వతులలో ఎవరినో ఒకరిని చేసుకో వాలని! ఇద్దరిని విరుగుడువుగదా—ఎలా చేసుకుంటాను? మరీ అప్సరసలు కాక పోయినా కనీసం వెంటేసుకుని వెడితే నన్నుచూసి జనం జాలిపడకుండానయినా ఉండాలా?'

తల్లీ కూతురూ నవ్వారు.

'మీది మరీ చిత్రం, ఉమకేం చక్కగా ఉంటుంది. మా కాలేజిలో తనంటే పడి చచ్చేవాళ్ళు చాలామంది ఉన్నారు.'

'చచ్చేవాళ్ళు అంతమంది ఉండగా నేకూడా చావడమెందుకు?... అదండి. నేనెప్పటికప్పుడు ఈ శలవు రెండునెలల్లో ఎక్కడయినా సంబంధం చూసి ఖాయ పర్చుకుందా మనుకుని వస్తాను. మా బావ, అక్కయ్య నన్నుగురించి ఎవరయినా వచ్చి అడిగితే 'వాడొట్టి లోఫర్, ప్రమాదకరమయిన వ్యక్తి. తరువాత మీ ఇష్టం.' అని బెదర కొడతారు!

వీళ్లిద్దరేమో ఆ అమ్మాయిల్ని చాటుకి పిలిచి 'మావయ్య మంచివాడు కాదు జాగ్రత్త' అని చెబుతారు. ఇలా ఎవరినీ నాదగ్గరకు రాకుండా కోటగోడ కట్టేస్తున్నారు. మరి నేమాత్రం ఎన్నాళ్ళని వంటరిగా ఉంటాను—ఎప్పటికయినా విసిగి పోయి వీళ్ళిద్దరిలో ఒకరిని చేసుకుంటానని వాళ్ళ ఆశ!'

కాసేపు ఎవరూ మాట్లాడలేదు. మళ్ళా జానకిరామే ఆవేశంగా అన్నాడు. 'అవునండి నేను పెళ్లి చేసుకునేందుకు అన్ని అర్హతలూ కలవాడిని, నా ఇష్టప్రకారం ఎందుకు జరక్కూడదు? ఆడపిల్లకి పెళ్ళి చేద్దామనుకునేవాళ్లు ఏం చేస్తున్నారు? బాగా కట్నం ఇవ్వకలిగినవాళ్లు వాళ్ళకి నచ్చిన వాళ్ళని—కొండమీద కోతుల్ని—తెచ్చుకుంటున్నారు ఎందువలన? 'డబ్బు', అన్న అర్హత వాళ్ళకుంది కనుక. అలాగే నాకు ఎంతకావలసినా కట్నమిచ్చేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నారు. కాని నేను పైసా పుచ్చుకోను. అటువంటప్పుడు నచ్చిన చేసుకోవడం నా ఇష్టం. నేను అంత డబ్బు వదులుకుంటున్నప్పుడు దానికి బదులు నా మనస్సుకి పూర్తిగానచ్చే మనిషి నాక్కావాలి! నాకు కావలసింది అందం. తరువాతే చదువు. అటువంటి అమ్మాయికోసం నేనిన్నాళ్ళూ వెతికాను' అని విజయవంక చూసి నవ్వి 'అటువంటిదాన్ని నాదాన్ని చేసుకోవడం నా హక్కు' అన్నాడు.

పద్మావతి కూతురువంక చూసింది. విజయ తలవంచు కూర్చుంది. ఆమె ముఖమంతా గులాబివన్నె తిరిగి ఉండడంచూసి పద్మావతి నవ్వుకుంది.

'అన్నట్టు విజయా, మీ అమ్మగారికి మా అక్కయ్యతో పరిచయం ఉందా?' అడిగాడు జానకిరాం.

'ఆఁ, బాగా తెలుసు'

'అయితేనండోయ్ మా అక్కయ్య మీకూడా చెబుతుంది నా గురించి—చూస్తుండండి... వీళ్లిలా చెబుతూంటే చివరికి నాకే అనుమానం కలుగుతుంటుంది నిజంగా నేను మంచివాడిని కానేమోనని'

ముగ్గురూ నవ్వేశారు. అంత నిష్కల్మ

(52వ పేజీ చూడండి)

ఇలాగా మాట్లాడే అతన్ని చూస్తే పద్మావతికి జాలేసింది.

'చక్కగా ఈ ఊళ్ళో ప్రాక్టీసు పెట్టుకోకూడదు నాయనా. రెండుచేతులా సంపాదించవచ్చు!' అందావిడ,

'చెప్తా కదండి, నా ఉద్దేశ్యంకూడా అదే. ఇప్పటిదాకా నాకు 'నా' అన్నవాళ్ళు మా అక్కయ్య బావే! వాళ్ళింతగా విసుక్కున్నా అందుకే వస్తుంటాను — ఏటా కాకపోయినా రెండేళ్ళకయినా. నాకూ ఈ జీవితం చిరాగ్గా ఉంది. నాతోటివాళ్ళంతా కార్లలో తిరుగుతున్నారు. ఇక తేల్చుకుని స్థిరపడాలి. ఏం విజయా?'

సిగ్గుపడింది విజయ.

'కాఫీ తెస్తానుండండి' అంటూనే లోపలికి వెళ్ళిపోయింది పద్మావతి. గదిలో జేరిపోతున్నట్లనిపించింది ఆవిడకి వాళ్ళని చూస్తే!

'సినిమాకి రమ్మంటున్నారాయన' అంది లోపలికివచ్చి సిగ్గుపడుతూ విజయ.

'వెళ్ళమ్మా దానికేం'

'నాన్నగారు ఏమయినా అంటారేమోనే!'

'నీ ముఖం. చెప్పారుగా తన అభిప్రాయం. మళ్ళీవాళ్ళ నీకెందుకు'

ఒకే రిక్షా ఎక్కి వాళ్ళు వెళ్ళిన దిక్కే చూసి ముచ్చటపడుతూ నిలబడిన పద్మావతికి వెంకటావు బుజంమీద తట్టటంతో స్పృహవచ్చింది. 'అదేమిటే వాళ్ళ యిద్దర్నీ అలా పంపావు నీకసలు బుద్ధి ఉందా?' అనడిగాడాయన.

నవ్వేసింది పద్మావతి 'బంగారంలాంటి కుర్రాడు. మీరూరుకోండి, నాకూ ఆ మాత్రం బాధ్యత తెలుసు. కాబోయే అల్లుడు తెలుసా?'

'ఛ, ఛ, నాకేం బాగాలేదు ఈపద్ధతి'

'సరేగాని పదండి, అలా గుళ్ళోకి వెళ్ళొద్దాం. చాలాకాలం అయింది'

'మొక్కులా?'

'నిజంగానే, దేముడికేమిచ్చినా ఋణం తీర్చుకోలేం తెలుసా? ... మీ రతనితో మాట్లాడలేదుగాని పసిపిల్లాడిలాంటివాడు. మనమ్మాయి అతని కంటికి దేవతే! అతని చూపు దానిమీదనుంచి క్షణంకూడా ఇవతలికి రాదు. అదృష్టవంతురాలు!'

'అయితే మనమ్మాయింతకీ దేముడికెంత బాకీ — అది చెప్పవేంనే?'

# పద్మవ్యూహం

(16వ పేజీ తరువాయి)

'అంతా చిత్రమండి మీది! పదండి పదండి'

దేవాలయంకి వెళ్ళేదారిలో బట్టల కొట్లోంచి వస్తూ ఉమ అగపడింది పద్మావతికి.

'విజయ ఏదండీ, మీరిద్దరే వెడుతున్నారు' అంది దగ్గరకొచ్చి.

'ఆ, ఎక్కడికో వెళ్ళిందమ్మా'

'ఆవిడవంక చూసి నవ్వింది ఉమ. పద్మావతికి చిరాకేసింది. కదలబోతుండగా ఉమ వాళ్ళ అమ్మ, నాన్నగారు, పార్వతి వచ్చారు ఎదురు. రావడం రావడమే 'వదినగారూ, ఒక్కసారిలా రండి' అని కొంచెం అవతలికి తీసుకువెళ్ళి 'చూడండి, నాకు వాడు తమ్ముడే అయినా మీరూ కావలసినవాళ్ళు కనుక వాడి గురించి నిజం చెప్పడం నా ధర్మం. వాడు చదువుకున్నాడన్నమాటే కాని చాలా దుర్మార్గుడండి! తేనెపూసిన కత్తి. చాలా విషయాలు స్వయంగా ఎరుగున్నదాన్ని కనుక చెబుతున్నాను' అంది.

పద్మావతికి జానకిరాం చెప్పిన మాటలు గుర్తొచ్చి నవ్వొచ్చింది. తను చెప్పిన విషయానికి పద్మావతి నవ్వేసరికి చిన్నబుచ్చుకుని 'మరి నే వస్తాను వదినగారు, హెచ్చరించలేదని అనుకోకండి. తరువాత చేతులు కాలాక ప్రయోజనం ఉండదు' అని విసురుగా వెళ్ళిపోయిందావిడ.

భర్తకోసం చూస్తే ఆయన ఉమ వాళ్ళ తండ్రితో మాట్లాడి వస్తుండగా కనబడింది పద్మావతికి.

'చూశావా పద్మా, నామాట చెవికెక్కలేదు నీకు!' అన్నాడాయన వస్తూనే.

నవ్వుతూ 'బావమరిది రాక్షసుడు అని చెప్పాడు కదూ ఆయన' అనడిగింది పద్మావతి.

ఆశ్చర్యపోయాడాయన 'అక్షరాలా! ఎలా తెలుసు నీకు?'

'మరి ఇంట్లోకి ఎందుకు రానిస్తున్నార్ట అటువంటి రాక్షసుడిని?'

'అదే అడిగాను. ఇల్లు అతనిదేట! అతని తండ్రి అన్నమాట. అందులో వీళ్ళు ఊరికినే ఉంటున్నారు. కనుక అతనొస్తే కాదనలేరు, కాదంటే వీళ్ళనే బయటికి పొమ్మంటాడు!'

'తనగురించి అంత చెడ్డ ప్రచారం చేస్తున్నారని తెలిసి కూడా వాళ్ళని ఇంట్లో ఊరికే ఉండనిస్తున్నాడంటే అతనెంత మంచివాడో చూడండి ... కడుపు మంట.'

'అదికాదు పద్మా, ఆయన చాలా పెద్దమనిషి. అటువంటివాడు తప్పుగా ఎందుకు చెబుతాడు. అందునా సాక్షాత్తు బావమరిదిమీద— చాలా భయంకరమైన విషయాలు చెప్పాడు!'

'మీరు మరీ ఇంత అమాయకపు మనిషేమిటండి? వాళ్ళకిద్దరు ఆడపిల్లలు చెట్లకి మల్లే ఎదిగొచ్చారన్న విషయం తెలుసు కదా! ఆయనకి ఆస్తి లేదు. ఉంటున్న ఇల్లుకూడా అతని దయాదాక్షిణ్యాలమీద ఉండవలసినదే తప్ప స్వంతం కాదు. ఉద్యోగం అంటారా మామూలు జీతం! పైగా ఆయన సంపాదించేదానిలో ఎక్కువభాగం తల్లీకూతుళ్ళ ముస్తాబులకే అయిపోతుంది!... జానకిరాం వచ్చిన రెండు నెలలూ వాళ్ళకి పండగలాగా జరిగిపోతుంది!

ఇద్దరిలో ఒకర్ని చేసుకుంటాడని ఆశ వాళ్ళకి! దానికి పరిస్థితికూడా అనుకూలంగానే ఉంది. పది నెలలపాటు మన ప్రాంతంతో సంబంధంలేకుండా ఎక్కడో పడుంటాడు. ఇక్కడుండే ఈ రెండు నెలలూ అతని జోలికి ఎవ్వరూ రాకుండా కాపలాకాస్తే సరిపోయె! వాళ్ళ ఖర్మకాలి మన విజ్జి అతనికంట పడింది! మనకి అలవాటుపడి తెలీదు కానండి మన విజయది కాస్తోకూస్తో అందం అనుకుంటున్నారేమిటి?'

'తల్లి పోలిక కనుకనా!'

నవ్వింది పద్మావతి. 'ఏమన్నా అనుకోండి. విజయంటేమాత్రం అతనికి విపరీతమయిన ఇష్టం! అది పడగొట్టాలని వాళ్ళ ప్రయత్నం. అతన్నేమీ అనలేరు కనుక మనకి అతనంటే అసహ్యం కలిగించాలని చేస్తున్నారిదంతా ... పదండి పదండి.'

ఆ రెండునెలలకాలం రెండుక్షణాల్లా మధురమయిన కలలా గడిచిపోయింది. విజయకి జానకిరాం విజయని తిప్పని ప్రదేశం లేదా ఊరిలో! ఇద్దరూ కలిసి వెళ్ళని

హోటలు లేదు; చూడని సినిమా లేదు. ఇంతవరకూ పద్మావతికీ తెలుసు కూతురు ద్వారా!

కాని కూతురు చెప్పని విషయాలు చాలా ఉన్నాయని ఆమెకి తెలియదు. అందులో ఒకటి వాళ్ళిద్దరూ చాలాసార్లు సినిమాకి వెళ్ళామని అబద్ధాలాడారన్నది! అది మధురమయిన అనుభవం విజయకి!

జానకిరాంకి శలవయిపోయి వెడుతూ వెడుతూ మరీ మరీ చెప్పాడు విజయకి 'మీ నాన్నగారికి చెప్పు విజయా, మంచి ముహూర్తం చూసి నాకు ఉత్తరం రాయమను. అడ్రసు రాసుకున్నావుగా! ఒక పదిహేనురోజులు ముందుగా ఉత్తరం రాయాలి గుర్తుంచుకో.' మా అక్కయ్యా వాళ్ళు తప్ప నాకు 'నా' అన్న వాళ్ళెవరూ లేరని చెప్పాగా! మన పెళ్ళి గురించి వాళ్ళకెంత కోపంగా ఉందో కూడా తెలుసుగా. కనుక ఎవ్వరినీ సంప్రదించవలసిన పని లేదు— రెండువైపులా మీనాన్నగారే పెద్ద!

నాకు ఇంక ఉద్యోగం చేయాలని లేదు. ప్రాక్టీసు పెట్టుకుందాం. వచ్చినంత వస్తుంది. మనిల్లు ఉండనే ఉంది. ఏమంటావోయ్.'

'మీ ఇష్టం.'

జానకిరాం వెళ్ళిపోయిన తరవాత వెంకట్రావుకి చెప్పింది పద్మావతి కూతురు తనకి చెప్పిన విషయాలు. చాలా ఆనందపడ్డారాయన.

'మాశారా, భయపడ్డారా రికినే! డాక్టర్ని అప్పనంగా కొట్టేశారు అల్లుడుగా! మీరే కాదు లోకరీతే అంత. మంచి ధర పలికే కుర్రాడు ఊరికే పెళ్ళిచేసుకుంటానంటే ఒక పట్టాన నమ్మలేము. 'వాడిలో ఏదో లోపం లేకపోతే ఇంత త్యాగం ఎందుకు చేస్తాడు' అన్న అనుమానం కలుగుతుంది. ఒకరకమయిన జీవితానికి అలవాటు పడిపోయి 'మంచి' అన్నది ఎరక్కుండా ఉన్న వాళ్ళకి ఒక్కసారిగా అతిమంచితనం ఎదురయినా కష్టమే!

వెంకట్రావుగారు నవ్వేశాడు 'గెలిచావు కనుక ఎన్నయినా చెపుతావు.'

'అప్పనండి నలుగురిలో తిరక్క మీకు లోకరీతి తెలియడంలేదు. అతి ఆశఉన్న వాళ్ళూ ఈ రోజుల్లోనే ఉన్నారు. మనస్సుకి నచ్చితే ఉభయఖర్చులూ భరించి పెళ్ళిచేసుకునే — వారూ ఈ రోజుల్లోనే ఉన్నారు. 'ఇది ఒక వైభవోజ్వల మహాయుగం. వల్లకాటి అధ్వాన్నశకం. వెల్లివిరిసిన విజ్ఞానం. బ్రహ్మాజియుడులా అజ్ఞానం.'

'కవిత్వం చెబుతున్నావేమిటోయ్?'

'నాది కాదులెండి ఒక మహానుభావుడు రాసినది.'

'ఎవరేమిటి?'

'అదేమరి — మీకీరోజులోను, ఇప్పటి వాతావరణంతోనూ పరిచయం లేదనేది... సరేగాని ముందు ముహూర్తం పెట్టించండి.'

ముహూర్తం పెట్టించి వెంకట్రావు రాసిన ఉత్తరం తిరిగి వచ్చేసింది. 'అడ్రసు పొరపాటు రాసిఉంటాను' అని సర్దుకుని మళ్ళీ విజయచేత అడ్రసు రాయించి మరీ పోస్టు చేశాడాయన జానకిరాంకి!

అది కూడా సక్రమంగా తిరిగి వచ్చేసింది! ఖంగారుపడ్డారు ముగ్గురూ!

'ఏమయి ఉంటుంది' అని ఒకరినొకరు ప్రశ్నించుకున్నారు.

'బహుశ అనుకోకుండా అడ్రసు మారి ఉంటుంది' అంది పద్మావతి.

'అయితే ఆ విషయం తెలియపరిచేవారేగా' అంది విజయ.

'పోయిందేముంది నువ్వువెళ్ళి నీస్నేహితురాలు ఉమా వాళ్ళఇంట్లో, కనుక్కుని రావమ్మా వాళ్ళకి తెలిసే ఉంటుందిగా!'

'నే వెళ్ళను బాబూ — అసలే వాళ్ళకి నేనంటే అదోలాఉంది.'

'పోనీ నువ్వెళ్ళి ఆవిడ్ని అడిగిరావే.'

'నేనూ వెళ్ళనండి. మీరు ఆఫీసులో ఆయన్ని కలుసుకునిరండి ఏ గొడవా ఉండదు. మా ఆడవాళ్ళ విషయం తెలియనిదేముంది? రకరకాల వ్యాఖ్యానాలు వస్తాయి.'

ఆయన వెళ్ళి సాయంత్రం తిరిగి వచ్చే వరకు ఇద్దరూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకూర్చున్నారు. బయటపడకపోయినా ఇద్దరికీ ఒకేరకం భయం మనస్సులో ఉండిపోయింది!

తిరిగి వచ్చిన తండ్రి ముఖం చూస్తూనే సీరపోయింది విజయ. ఏడుపు ముంచుకొచ్చేసిందా అమ్మాయికి!

'ఏమన్నారండి?' అనడిగింది భయపడుతూనే పద్మావతి.

'గుండెపగిలి చస్తారు చెబితే.'

'సర్లెండి. విషయమేమిటో చెప్పకూడదూ?'

'అసలా అబ్బాయి ఇంతవరకూ ఎవ్వరికీ అడ్రసు ఇవ్వడం అన్నది జరగలేదుట!



వాళ్ళ బావ వాళ్ళకి అతని చిరునామా ఇవ్వడూ తెలియదుట. పదినెలలపాటు ఎక్కడున్నాడో తెలియకుండా ఈ రెండు నెలలూ మాత్రం హఠాత్తుగా ఊడిపడతాడుట. పైగా ఆయన ఏమన్నాడో తెలుసా 'మేమందరం చెప్పిన మాటలు లక్ష్యపెట్టలేదండి మీరు, మేమేదో పోటీకివచ్చి అలా చెబుతున్నామని అనుకుని ఉంటారు. అదేఖర్మ — వాడు అతి తెలివిగలవాడు. అలా చెప్పగలడుకూడా! ఎప్పుడూ జరిగే భాగవతమేనండి ఇది. వస్తాడు ఎక్కడోక్కడ కొంపలంటించి పోతాడు. దుర్మార్గుడండి వాడు' అని.

'అవుతే అంతా నిజమేనా ఏమిటండి కొంపదీసి.'

'విను ఇంకా అవలేదు — పూర్తిగా విని మరీ ఖంగారుపడు. వాళ్ళ అమ్మాయి లిద్దరూ విజయకి అడుగడుగునా కాపలా ఉన్నారుట. ఇక లాభంలేదు ఈ అమ్మాయిని తన ఆకర్షణలో పడేశాడు అని వాళ్ళకి అనుమానం వచ్చాక దాన్ని హెచ్చరించారుట కూడా. ఏమే అమ్మాయ్, నిజమేనా ఆయన చెప్పినది?'

విజయ మాట్లాడలేదు. కాని ఆ అమ్మాయికి అంతా గుర్తుకొచ్చింది— మాట్లాడితే ఉమ, పార్వతి అడ్డురావడం పరుగుదు చెట్ల తోటలోకి పార్వతి పరుగెత్తుకుంటూ వచ్చి అతన్ని బంతి పెట్టి కొట్టడం, మేడమీదికి పార్వతిని ఉమ పంపడం తరవాత ఉమ తనతో జానకిరాం గురించి చెప్పడం!

పద్మావతి అవాక్కయిపోయింది.

చివరికి విజయే అంది 'డాక్టరు భాస్కర్ ఆయనకి చాలా మంచి స్నేహితుడు నాన్నగారూ. ఆయన్నడుగుతే!' అని.

ఆయనకి ఉవ్వెత్తున కోపం వచ్చేసింది 'సిగ్గు లేక ఏమని అడగమంటావే?'

పద్మావతి అడ్డం పడింది. 'అలా బాధపడతారెందుకు. పోయిందేముంది — మన అదృష్టం బాగుంటే ఆయనకి తెలియమ్మా ఏదా!'

'అవునే నీకేం తప్పేము అడను వచ్చి పోయినాడంటే అర్థమేమిటంటావు?'

'ఒక్కసారి వెళ్ళిరండి స్నేహితులు అక్కడికి అదుగ్గా తిరిపోతుంది.'

# పద్మవ్యూహం

మర్నాడు డాక్టర్ భాస్కరరావు ఇంటికి వెళ్ళాడాయన.

విషయం విని నవ్వాడతను. 'అదేనండి మా జానకిరాముడితో బాధ! వాడు మగ వాళ్ళకి చాలా మంచి స్నేహితుడు, ఆడ వాళ్ళకిమాత్రం కాదు'

'అంటే.'

'నేను వాడికి చాలాసార్లు చెప్పానండి. 'ఆడపిల్లల జీవితాలతో ఆడకురా జావకి రావుడూ. తప్పది. వాళ్ళే అఘాయిత్యం చేసినా ఆ పాపం నీ మెడకు చుట్టుకుంటుంది' అని ... వాడిటుకేసి వస్తే వొచ్చినా ఇదే భాగవతమనుకోండి.'

అతను చెప్పేది పూర్తిగా బోధపడలే దాయనకి. అర్థమయినంతవరకు విపరీతమయిన ఖంగారుని కలిగించింది.

మళ్ళా డాక్టరుగారే అన్నాడు. 'వాడి అడ్రసు నాక్కూడుకదా దేముడిక్కూడా ఇవ్వడు వాడు. ఇచ్చాడంటే అనుమానం లేకుండా తప్పు అడ్రసయుంటుంది!... వచ్చినప్పుడు చూడాలిసిందే మనం వాడిని. వాడికి ప్రాణస్నేహితుడ్ని కావటాన వాడు చేసిపోయిన తప్పులకి కొంతవరకు చికిత్స చేస్తుంటాను' అని మెల్లిగా 'ఏమయినా అవసరం అయితే నేనున్నాను ఐ విల్ హెల్ప్ యు' అన్నాడు.

'అంటే' అన్నాడాయన అర్థంకాక.

'పెద్దవారు, మీ కిటువంటివి చెప్ప కూడదు. అమ్మాయి ఏమయినా తొందర పడి ఏదయినా జరగకూడనిది జరిగిఉంటే మీకు సాయం చేసేందుకు నేనున్నాను. రెండవ కంటివాడికి తెలియనివ్వను.'

అర్థం అయిందాయనకి. 'అబ్బెబ్బె, అటువంటిదేమి లేదు లెండి' అన్నాడు కంగారుగా.

'అదృష్టవంతులం. ఆ వెధవకి స్నేహితుడినయిన పాపానికి ఇటువంటివి తప్పవు నాకు. అయితే ఇంకేమండి—వాడిన్నిక మర్చిపొమ్మనండి! ఉత్తమమయిన మార్గం అది.'

ఇంటికివచ్చిన తండ్రి చెప్పినదంతా విని బావురుమని ఏడవడం మొదలెట్టింది విజయ.

పద్మావతి కూడా కుప్పకూలిపోయింది. కళ్ళలో నీళ్ళు తిరిగాయావిడకి.

'ఎందుకే అంతగా ఇదవుతారు. అదృష్టవంతులం మనమింకా — అటువంటివాడిని అల్లుడ్ని చేసుకుంటే జీవితమంతా వాణ్ని చూసి ఏడవాలసి వచ్చేది... ఎందుకే ఏడుస్తారు. ఇప్పుడేం జరిగిందని, వాణ్ని మర్చిపోయి మన ప్రయత్నాలు మనం చేసుకుందాం.

'జరక్కూడనిదే జరిగిందండి బాబూ. ఇప్పుడు కొంప మునిగేలా ఉంది' అంది పద్మావతి.

ఈడ్చి కొట్టినట్లయిందాయనకి. 'ఏమిటి నిజంగానే!'

'ఆ అదేగా నా బాధ.'

'చదువుకున్నది, లోకం తెలిసినది, దీని బుద్ధేమయిపోయింది?'

'ఖర్మ'

ఆయన కాసేపు మాట్లాడకుండా వాళ్ళనిద్దరిని చూస్తూండిపోయాడు చివరికి 'పద్మావతీ, తప్పంతా నీదేనే అసలు' అన్నాడు.

ఆవిడ మాట్లాడలేదు.

'పద్మవ్యూహంలోకి వెళ్ళడం మాత్రమే నేర్పావు దానికి. తెలివితేట లుపయోగించి తిరిగి రావడం నేర్పలేకపోయావు. అభిమన్యుడిలా అయింది దానిపనికూడా!'

'సర్లెండి. మనం పడుతున్న ఈ అనుమానం ఊళ్ళోవారంతా వచ్చి నిజం అని చెప్పకముందే మేల్కొని దానికి మూడు ముళ్ళూ వేయించాలి ... మీ మేనల్లుడికి రాయండి.'

'ఛ ఛ గుమాస్తా ఉద్యోగమేగా!'

'పోనీ నా తమ్ముడున్నాడు.'

'వాడూ గుమాస్తాగా కాకపోతే బ్యాంకులో!'

'చచ్చిన పాముని చంపకండి మహానుభావా — మా తమ్ముడు కాకపోతే మా చిరంజీవి! వాడూ కాకపోతే ఎవడో ఒకడు ముందు పిలిపించండి బాబూ, ఆలస్యమయినకొద్దీ కొంపలంటుకుపోతాయి' అంది పద్మావతి కళ్ళు తుడుచుకుని.

(అయిపోయింది)